RNI No :TELTEL2022/83073

# వేద న్యూస్

దినపత్రిక

| వరంగల్ | ఆదివారం | పేజీలు : 4 |
|---|---|---|
| సంపుటి : 3, సంచిక : 101 | మార్చి 9, 2025 | వెల : రూ.3-00 |

www.vedhanews.in

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కారమే మా ఎజెండా..ఇంత కాలం మేము ప్రచురించిన కథనాలే అందుకు ఉదాహరణ..
నిజమైన, నిఖార్సైన జర్నలిజానికి వేదికగా నిలుస్తున్న 'వేద న్యూస్' తెలుగు దినపత్రికలో నిజాలు రాసి నిఖార్సైన జర్నలిస్టుగా రాణించాలనుకునే వారికి ఇదే మా ఆహ్వానం..

9701923260, 9701920379

## తప్పుడు పత్రాలతో భూమి కబ్జా..!

- సంతకాలు ఫోర్జరీ చేసి రెవెన్యూ శాఖను తప్పుదోవ పట్టించారు
- కోర్ట్ ఆర్డర్ ఉండగా ప్లాట్లు చేసి విక్రయం
- భూ కబ్జాదారులు, వారికి సహకరించిన అధికారులపై న్యాయపోరాటం చేస్తాం..
- బాధితురాలు కే.రజిత కుమారి



**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**

సంతకాలు ఫోర్జరీ చేసి తమ భూమిని కొందరు కబ్జా చేశారని ఆరోపిస్తూ బాధితులు శనివారం తమ భూమి వద్ద మీడియా సమావేశం ఏర్పాటు చేసి వివరాలు వెల్లడించారు. బాధితురాలు కే.రజిత కుమారి తెలిపిన వివరాల ప్రకారం.. సర్వే నంబర్ 362/1 స్థంభంపల్లి శివారులో బిల్ల శాంతకి ఐదు ఎకరాల భూమి ఉంది. దానిని రాణి పేరు మీదకు శాంత తదనంతరం రిజిస్టర్ చేసుకున్నారు. విల్ డిడి డాక్యుమెంట్ నంబర్ 27/ 1992 ద్వారా రిజిస్ట్రేషన్ అయింది. శాంత మరణనంతరం ..ఆ భూమికి వారసులుగా కె.రజిత కుమారి, చెల్లి, తమ్ముడు ఉన్నాము. ల్యాండ్ వారసులమైన మేము స్థానికంగా కాకుండా హైదరాబాదులో నివాసం ఉండటంతో.. ఇదే అదునుగా భావించిన ఎనిమిది మంది వ్యక్తులు మరి కొంతమంది సహాయంతో శాంత సంతకం ఫోర్జరీ చేసి.. రెవెన్యూ శాఖ వారిని తప్పుదోవ పట్టించి.. 2010లో అక్రమ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ రిజిస్ట్రేషన్ పై కోర్టును ఆశ్రయించగా, 15 సంవత్సరాల సుధీర్ఘ పోరాటానికి న్యాయస్థానం అనుకూల తీర్పును ఇచ్చిందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో ఈ సర్వే నెంబర్లు ఎవరైతే కబ్జా చేశారో వారు కొంతమందికి ప్లాట్లు చేసి అమ్మినట్లు తెలిసింది. కాగా, కోర్టు ఆర్డర్ ప్రకారంగా ఈ భూమిపై ఎవరికి కూడా ఎటువంటి హక్కులు ఉండవని కూడా లీగల్ నోటీసులు పంపించారు. ఈ స్థలంలోకి ఎవరు వచ్చినా.. తమని బెదిరింపులకు గురిచేసిన వారిపై క్రిమినల్ కేసులు పెడతామని హెచ్చరించారు. కోర్టు ఆర్డర్ ఉల్లంఘిస్తే అధికారులపై కూడా ఫిర్యాదు చేసి కేసు నమోదు అయ్యేలా చేస్తామని బాధితురాలు రజిత కుమారి మీడియాకు తెలిపారు.



### ఒకే కుటుంబానికి చెందిన
## ముగ్గురు మృతి

**వేద న్యూస్, వరంగల్ జిల్లా :**

వరంగల్ జిల్లా సంగెం మండలం తీగరాజుపల్లి గ్రామం వద్ద ఎస్ఆర్ఎస్పీ కాల్వలో కారు పడిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు. భర్త, భార్య తమ ఇద్దరు పిల్లలతో వెళు తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు పిల్లలు, భర్త మరణించగా, భార్య స్థానికుల సాయంతో బయటపడింది. బాధితులు ఇనుగుర్తి మండలం మేచరాజుపల్లికి చెందిన కుటుంబంగా గుర్తించారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం మేచరాజుపల్లికి చెందిన సోమారపు ప్రవీణ్(34) తన భార్య కృష్ణవేణి, కుమార్తె చైత్ర సాయి(4), కుమారుడు ఆర్యవర్ధన్ సాయి(5)తో కలిసి హనుమకొండ నుంచి స్వగ్రామానికి కారులో బయలుదేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో డ్రైవింగ్ చేస్తున్న ప్రవీణ్‌కు గుండెనొప్పి వచ్చింది. దీంతో చికిత్స కోసం తిరిగి వరంగల్ వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా నొప్పి ఎక్కువైంది. ఈ క్రమంలోనే కారు అదుపు తప్పి ఎస్సారెస్పీ కాలువలోకి దూసుకెళ్లింది.



చిన్నారి చైత్ర సాయి మృతదేహం ముందు రోధిస్తున్న బంధువులు



ప్రమాదానికి ముందు కుటుంబ సభ్యులతో సెల్ఫీ దిగిన మృతుడు ప్రవీణ్

స్థానికుల సాయంతో కృష్ణవేణి బయటపడింది. అప్పటికే కుమారుడు మృతి చెందగా, అతని మృతదేహాన్ని బయటకు తీశారు. కారుతో సహా ప్రవీణ్, చైత్ర సాయి నీటి ప్రవాహంలో కొట్టుకుపోయారు. నీటి ప్రవాహాన్ని తగ్గించిన పోలీసులు, గజ ఈతగాళ్ల సాయంతో కారుతో సహా కొట్టుకుపోయిన ప్రవీణ్, చైత్రసాయిని గుర్తించారు. జేసీబీ సాయంతో కారును బయటకు తీసుకొచ్చారు. కారులో చిక్కుకుపోయిన ప్రవీణ్, చైత్రసాయి మృతదేహాలను గుర్తించారు. భర్త, కుమార్తె, కుమారుడు మృతితో కృష్ణవేణి కన్నీటి పర్యంతమైంది.



కుమారుడు ఆర్య వర్ధన్ సాయి మృతదేహన్ని గుండెలకు హత్తుకొని రోదిస్తున్న కృష్ణవేణి

## హే.. గాంధీ!?
### మాకు దిక్కెవరు?

- పెద్దాసుపత్రిలో ఎటు చూసినా సమస్యలే..
- పనిచేయని డిజిటల్ ఎక్స్రే, వెంటిలేటర్స్
- పేదలకు సర్కారు వైద్యం అందని ద్రాక్షేనా?
- వరంగల్ ఎంజీఎంలో ప్రజల ఇబ్బందులు
- ఉన్నతాధికారులు చొరవ చూపాలని జనం విజ్ఞప్తి

**వేద న్యూస్, ఫోకస్ టీమ్ :**

మహాత్మా గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎంజీఎం) వరంగల్ సమస్యలకు నిలయంగా మారింది. వైద్యశాఖ అధికారుల పర్యవేక్షణ లోపం, నిధుల లేమితో వరంగల్ పెద్ద ఆసుపత్రి ఎంజీఎం నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. నిత్యం అనేకమంది రోగులు అనారోగ్య సమస్యలతో ఎంజీఎం ఆసుపత్రికి వస్తుంటారు. అయినా కూడా సంబంధిత అధికారుల్లో చలనం లేకపోవడం విడ్డూరం. ఎటు చూసినా సమస్యలు దర్శనమిస్తున్నాయని పేషంట్లు చెబుతున్నారు.

**నెలలుగా పని చేయనీ ఎక్స్రే**

గత కొన్ని నెలలుగా డిజిటల్ ఎక్స్రే పని చేయడం

మిగతా 4వ పేజీలో..







## పేదలకు ఫ్రీ హెల్త్ క్యాంప్

- గ్రేటర్ వరంగల్ 29వ డివిజన్‌లో..
- అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా..



**వేద న్యూస్, హనుమకొండ:**

గ్రేటర్ వరంగల్ 29వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఓరుగంటి పూర్ణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని డివిజన్ లో పేదలకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ రెడ్డి, వారి కూతురు నాయిని విష్ణువర్ధన్ గోదా రెడ్డి పాల్గొని.. క్యాంప్ ను ప్రారంభించారు. వైద్యులు కంటి పరీక్షలను నిర్వహించారు. అనంతరం నిరంతరం 29 వ డివిజన్‌లో నిరంతరం స్వచ్ఛతకు పాటుపడే పారిశుధ్య కార్మికులను శాలువాతో ఘనంగా సత్కరించి.. వారికి బహుమతులు అందజేశారు. వారికి భవిష్యత్తులో ఏ లాంటి కష్టసుఖాలు ఉన్న తమ వంతు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ క్యాంప్ డాక్టర్స్ మల్లికార్జున్ రెడ్డి, వెంకటేశ్వరరావు, డాక్టర్ సునీత వాసన్ ఐ కేర్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు నల్ల గుంట శ్రీనివాస్, ఎస్బి రఫీ, ముపు సతీష్ ,బొమ్మ సురేష్, పాకాల లక్ష్మణ్, కావేటి దినేష్ ,ఎండి హలీం ,ఎస్టీ సలీం, నన్ ద్రగిరి సుమన్, కేశరాజు నటేష్, ఓరుగంటి శ్రీకాంత్, కందుకూరి అరుణ ,కో ౹ఠె ఆషారాణి ,శ్రీనివాస్, కందుకూరి అరుణ ,అలువాల స్వరూప, రాధా, సునీత కటకం సుశీల, డివిజన్ ప్రజలు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



## ఈస్ట్ జోన్ డీసీపీగా బాధ్యతలు చేపట్టిన అంకిత్ కుమార్

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఈస్ట్ జోన్ నూతన డీసీపీగా అంకిత్ కుమార్ శనివారం బాధ్యతలు చేపట్టారు. శనివారం ఉదయం ఈస్ట్ జోన్ కార్యాలయమునకు చేరుకున్న అంకిత్ కుమార్ డీసీపీ రవీందర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈస్ట్ జోన్ పరిధిలోని అధికారులు నూతన డీసీపీని మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలిపారు.

## ఆగని మూగ జీవాల అక్రమ రవాణా
### యధేచ్ఛగా కబేళాలకు తరలింపు

ములుగు, వేద న్యూస్ 2లో..

# ఆగని మూగ జీవాల అక్రమ రవాణా

## - యదేచ్ఛగా కభేళాలలకు తరలింపు - వరుసగా పట్టుబడుతన్న వైనం
## - ఉక్కుపాదం మోపే దిశగా ములుగు జిల్లా పోలిసులు



ములుగు : మూగ జీవాల అక్రమ రవాణా మళ్లీ మొదలైయింది. కొంత కాలం పోలీసుల విస్తృత తనిఖీలు, విస్తృత చర్యలతో మౌనం వహించిన మూగ జీవాల అక్రమ రవాణా దారులు అదును చూసి మళ్లీ మూగజీవాల అక్రమ రవాణా షురూ చేసారు. పోలీసులు వీరి అక్రమ రవాణా పై ఉక్కుపాదం మోపుతున్న అక్రమార్కులు మాత్రం మూగజీవాల రవాణాకు కొత్త మార్గాలను ఏర్పాటు చేసుకుంటూ పోలీసులకు సవాల్ గా నిలుస్తున్నారు. ఇందుకు నిదర్శనంగా గడిచిన రెండు నెలల వ్యవదిలో పలుమార్లు మూగజీవాలను అక్రమంగా తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన ఘటనలు కనిపిస్తున్నాయి.

**యదేచ్ఛగా కభేళాలకు తరలింపు..**

చర్ల నుండి నూగూరు వెంకటాపురం, వాజేడు, ఏటూరునాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట, ములుగు మండలాల మీదుగా హైదరాబాద్ లోని కభేళాలకు రోజు రాత్రి సమయంలో మూగ జీవాల అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగుతుంది. మూగ జీవాలను రవాణా చేయడానికి అశోక్ లీ ల్యాండ్, బోలేరో, డీసీఎం, కంటైనర్, లారీ వంటి వాహనాలను వాడుతూ అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగిస్తున్నారు. అయితే మూగ జీవాలను అక్రమంగా తరలించే క్రమంలో చూసేవారికి అనుమానం రాకుండా అక్రమ రవాణా దారులు వాహనాలకు ప్రత్యేక మార్పులు చేసి చెక్‌పోస్టుల మీదుగా మూగజీవాలను ధర్జాగా కభేళాలకు తరలిస్తున్నారు.

**ఏస్కార్ట్‌గా ప్రైవెట్ వాహనాలు, ప్రైవైటు వ్యక్తులు..బండికి 3వేలు, 5 వేలు..**

మూగ జీవాలను అక్రమంగా రవాణా చేసే అక్రమార్కులు రవాణా సమయంలో ఏస్కార్ట్‌గా ప్రైవైట్ వాహనాలను, ప్రైవైట్ వ్యక్తులను ఏర్పాటు చేసుకుని మూగజీవాల రవాణా కోనసాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఏటూరునాగారం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి అయన అనుచరులు ఇద్దరు అక్రమ రవాణాను చెక్‌పోస్టులు దాటించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారని సమాచారం.

మూగ జీవాలను అక్రమంగా రవాణా చేసే సమయంలో ఈ ముగ్గరు వాహనాలకు కార్లలో ఏస్కార్ట్ గా వ్యవహరిస్తూ చెక్‌పోస్టులు దాటించినందుకు చిన్న వాహనాలకు 3000, పెద్ద వాహనాలకు 5000 వేలు చార్జ్ చేస్తూ మూగ జీవాల రవాణా దారుల నుండి వసూళ్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**మారని తీరు..**

**రూటు మార్చి తరలింపు..**

మూగజీవాలను నిబంధనలను ఉల్లాంఘిస్తూ అక్రమంగా తరలించే వారి తీరు మారడం లేదు.పోలీసులు పట్టుకుంటున్నారు అనే సమాచారం ఏస్కార్ట్‌ల ద్వారా తెలుసుకుంటున్న అక్రమార్కులు రూటు మార్చి మూగ జీవాలను తరలిస్తున్నారు. ఇందుకు ప్రధానంగా వీరు ఏంచుకున్న మార్గాలు. రామన్నగూడెం మీదుగా పప్కాపురం, పప్కాపురం మీదుగా గోగుపల్లి, శివాపురం,చిన్నబోయినపల్లి మీదుగా ములుగు జిల్లా కేంద్రాన్ని దాటిస్తున్నారు.

**ఉక్కుపాదం మోపే దిశగా పోలిసుల, వరుసగా పట్టుబడుతున్న వైనం..**

మూగ జీవాలను అక్రమంగా కభేళాలకు తరలిస్తున్న వారిపై ములుగు జిల్లా పోలీసులు ఉక్కుపాదం మోపే దిశగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే గడిచిన రెండునెలల వ్యవదిలో మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను, వ్యక్తులను పోలీసులు పట్టుకుని కేసులు నమోదు చేసారు.

**రెండు నెలల్లో పట్టుకున్న వివరాలు...**

ఫిబ్రవరి 4 వ తేదిన బోలేరో వాహనంలో నిబంధనలను ఉల్లాంఘిస్తూ మూగజీవాలను అక్రమంగా తరలిస్తుండగా ఏటూరునాగారం పోలిసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 8 వ తేదిన మూగజీవాలను అక్రమంగా లారీలో తరలిస్తుండగా ఏటూరునాగారం సీఐ అనుముల శ్రీనివాస్ స్వయంగా పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి 2 వ తేదిన 2 డీసీఎం కంటైనర్‌లలో 65 పశువులను అక్రమంగా తరలిస్తుండగా ఏటూరునాగారం ఏస్సై తాజుద్దీన్ పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి3 వ తేదిన బోలేరే వాహనంలో పశువులను అక్రమంగా తరస్తున్న వాహనాన్ని ఏటూరునాగారం ఏస్సై తాజుద్దీన్ పట్టుకుని కేసు నమోదు చేశారు.మార్చి 5 వ తేదీన 4 బొలెరో వాహానాలలో 42 పశువులను వెంకటాపురం సిఐ బండారి కుమార్ పట్టుకుని కేసు నమోదు చేశారు.

# గూగుల్ హెడ్ గా మహేష్ బాబు హీరోయిన్

హైదరాబాద్ : కొంతమంది హీరోయిన్లు కేవలం కొన్ని సినిమాలకు మాత్రమే పరిమితం అవుతారు. పాపం ఈ అమ్మాయి పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది, ఎక్కడ ఉంది ఏమి చేస్తుంది అని మనం టీవీ లో ఎప్పుడైనా వాళ్లకు సంబంధించిన సినిమా వచ్చినప్పుడు అనుకుంటూ ఉంటాము. కానీ వాళ్ళు స్టార్ హీరోయిన్ కంటే అత్యున్నత హోదాలో ఉన్నారనే విషయం తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాము. చాలా మంది హీరోయిన్లు కెరీర్ లో అవకాశాలు తగ్గిన తర్వాత వేరే రంగాన్ని ఎంచుకొని ఉన్నత స్థానాన్ని అధిరోహించిన సందర్భాలు ఉన్నాయి. ఐపీఎస్, రంగంలోకి అడుగుపెట్టి రాణించిన వారు, అదే విధంగా ఐటీ రంగంలో సాఫ్ట్ ఇంజినీర్లు గా రాణించేవాళ్ళు ఉన్నారు. అలాంటి హీరోయిన్ గురించే ఇప్పుడు మనం మాట్లాడుకోబోతున్నాం. ఈమె గతంలో సూపర్ స్టార్ మహేష్ బాబు తో కలిసి ఒక సినిమా చేసింది. బాలీవుడ్ లో అయితే అనేక సినిమాల్లో హీరోయిన్ గా నటించింది.కానీ ఇప్పుడు ఈమె గూగుల్ కి హెడ్ గా వ్యవహరించే స్థాయికి ఎదిగింది. ఆమె పేరు మయూరి కాంగో. ఈమె సూపర్ స్టార్ మహేష్ బాబు మూడవ చిత్రం వంశీ లో ఒక హీరోయిన్ గా చేసింది. ఆ సినిమాలో మెయిన్ హీరోయిన్ నమ్రత శిరోడ్కర్ అనే విషయం అందరికీ తెలిసిందే. కానీ ఆ చిత్రంలో ఒక చిన్న క్యారక్టర్ చేసింది. ఈమె 1995 వ సంవత్సరం లో నసీం అనే బాలీవుడ్ చిత్రం ద్వారా వెండితెర అరంగేట్రం చేసింది. ఆ తర్వాత పలు బాలీవుడ్ సినిమాల్లో హీరోయిన్ గా, క్యారక్టర్ ఆర్టిస్టుగా నటిస్తూ వచ్చిన ఈమె 2000 సంవత్సరం లో మహేష్ బాబు హీరోగా నటించిన 'వంశీ' చిత్రం ద్వారా మన టాలీవుడ్ ఆడియన్స్ కి పరిచయమైంది. అప్పటి వరకు ఏడాది కి ఒక్క సినిమా మాత్రమే చేస్తూ వచ్చిన మయూరి, 2000 సంవత్సరం లో మాత్రం 5 సినిమాల్లో నటించింది.ఆ తర్వాత 2003 వ సంవత్సరం లో ఆదిత్య ధిల్లాన్ అనే ప్రముఖ ఔఖీఎ ని పెళ్ళాడి సినిమాలకు దూరమైంది. 2008 వ సంవత్సరం లో మాత్రం 'కాశ్మీర్ హమారా హై' అనే సినిమాలో కనిపించింది కానీ, ఆ తర్వాత సినిమాలకు శాశ్వతంగా దూరమైంది. పెళ్లి తర్వాత న్యూ యార్క్ సిటీ లో మార్కెటింగ్ అండ్ ఫైనాన్స్ లో ఎంబియే పూర్తి చేసిన మయూరి, ఆ రంగం లో ఎంతో గొప్పగా రాణించింది. ఎన్నో అంతర్జాతీయ సంస్థల్లో సేవలు అందించిన ఈమె, ప్రస్తుతం గూగుల్ లో ఇండియా ఇండస్ట్రీ హెడ్ ఫర్ ఏజెన్సీ బిజినెస్ రోల్ లో పని చేస్తుంది. ఈమె నెల జీతం లక్షల్లో ఉంటుంది. ఒక స్టార్ హీరోయిన్ సంవత్సరం మొత్తం కష్టపడి పని చేసి సంపాదించే డబ్బులను ఈమె కేవలం ఆరు నెలల్లో సంపాదిస్తుంది. దీనిని బట్టి ప్రస్తుతం ఆమె రేంజ్ ఏమిటో అర్థం చేసుకోవచ్చు.

# స్త్రీ-పురుష సమానత్వంకై పోరాడాలి!

## సమాన పనికి - సమాన వేతనంకై ఉద్యమించాలి: వీరమళ్ళ ఉమా

భద్రాద్రి కొత్తగూడెం : పాల్వంచ మండలం రెడ్డిగూడెం గ్రామంలో పిఓడబ్ల్యూ మండల నాయకురాలు జ్యోతి అధ్యక్షతన గ్రూప్ మీటింగులు నిర్వహించడం జరిగింది. మార్చి 8 శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా పీవోడబ్ల్యూ పిలుపు కార్యక్రమంలో భాగంగా పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు కామ్రేడ్ వీరమళ్ళ ఉమ రెడ్డిగూడెం గ్రామంలో జరిగిన గ్రూప్ మీటింగులనుద్దేశించి మాట్లాడుతూ. మార్చి 8 శ్రామిక మహిళల పోరాట దినం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ప్రదర్శనలు, ధర్నాలు, సదస్సులు నిర్వహించాలని ఆమె పిలుపునిచ్చారు. స్త్రీ–పురుష సమానత్వంకై పోరాడాలని, ఆధిపత్య పితృస్వామ్య భావజాలాన్ని వ్యతిరేకించాలని, సమాన పనికి – సమాన వేతనంకై ఉద్యమించాలని, కగార్ పేరుతో ఆదివాసీ మహిళలపై జరుగుతున్న మారణకాండను తక్షణమే ఆపాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను వెంటనే అమలుకై ఉద్యమించాలని పీవోడబ్ల్యూ పిలుపునిస్తోందన్నారు. స్త్రీ,ఆర్థికంగా రాజకీయంగా సాంఘికంగా సాంస్కృతికంగా అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించాలని అప్పుడే,స్త్రీ జాతి అభివృద్ధి వైపు ప్రయాణిస్తుందని అన్నారు. కానీ పాలక ప్రభుత్వాలు మహిళలను ఆట బొమ్మల చూస్తున్నారే,తప్ప వారి హక్కులను పూర్తిగా హరిస్తూ పురుష ఆధిపత్య భావజాలంతో స్త్రీ ని వంటింటి కుందేలుగా బంధిస్తున్నారని తన ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ కార్యర్తల సమస్యలను, నర్సుల సమస్యలను, మున్సిపల్ వర్కర్ల సమస్యలను, పాకి పనిచేసే మహిళల సమస్యలను, భవన నిర్మాణ రంగంలోని మహిళల సమస్యలను, ఇతర అన్ని రంగాలలో పనిచేస్తున్న మహిళల సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని, అందుకోసం ప్రతి ఒక్క మహిళ పోరాటంలో భాగస్వాములు కావాలన్నారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలకు వ్యతిరేకంగా, గృహ హింసలకు వ్యతిరేకంగా, వరకట్నపు వేధింపులకు వ్యతిరేకంగా, ఇతర అన్ని రకాల హింసలకు వ్యతిరేకంగా, ఇతర కుల, వర్గ, జెండర్కు వ్యతిరేకంగా నిత్యం పోరాడాలన్నారు. దశాబ్దాలుగా శ్రామిక మహిళలు పోరాడి సాధించుకున్న హక్కులను కాపాడుకోవడానికి మార్చి '8'ని పోరాట స్ఫూర్తితో ముందుకు సాగాలని ప్రగతిశీల మహిళా సంఘం (పీవోడబ్ల్యూ) రాష్ట్ర నాయకురాలు వీరమళ్ళ ఉమ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బుడిగం కొమరమ్మ కల్లెం పద్మమ్మ సోమ కలమ్మ దార పద్మ జక్కుల గంగమ్మ జక్కుల శైలజ మడవి గంగా విడమి సుజాత బుర్ర జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వ్యూహాల్లో కిషన్..

## - మండలి ఎన్నికల్లో స్వీప్...



హైదరాబాద్ : ఎవరైనా గట్టిగా కొడతారు.. లేకపోతే గురి చూసి కొడతారు.. ఈయనేంట్రా పద్ధతిగా అంటు కట్టినట్లుగా కొట్టాడు" అని ఓ సినిమాలో డైలాగ్ ఉంటుంది. ఇది ప్రస్తుత తెలంగాణ రాజకీయాలలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి సరిగ్గా సరిపోతుంది. తెలంగాణలో జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు బీజేపీ గెల్చుకుంది. అభ్యర్థుల ఎంపిక నుంచి.. పోలింగ్ లో ఓట్లు వేయించుకునే వ్యూహం వరకూ తనదైన వ్యూహాలతో నడిపించిన కిషన్ రెడ్డి సైలెంట్ గా కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బకొట్టారు. అధికారంలో ఉన్న పార్టీ నుంచి పట్టభద్రుల ఎమ్మెల్సీని గెలుచుకోవడం అంటే చిన్న విషయం కాదు. కానీ ఉత్తర తెలంగాణలోని నాలుగు జిల్లాల్లో బీజేపీని బలోపేతం చేయడమే కాదు... సానుభూతి పరుల్ని ఓటర్లుగా మార్చే వ్యూహంలో కిషన్ రెడ్డి తనదైన నాయకత్వాన్ని చూపించారు. తెలంగాణలో బీజేపీకి ప్రజల మద్దతు పూర్తి స్థాయిలో లభిస్తోందని దాన్ని ఓట్లుగా మార్చుకునే మెకానిజాన్ని కిషన్ రెడ్డి ఓ ప్లాన్ ప్రకారం ఏర్పాటు చేసుకుంటూ పోయారు. ఎమ్మెల్సీ ఎన్నికలు వస్తాయని తెలిసిన వెంటనే.. కార్యాచరణ ప్రారంభించారు. పట్టభద్రుల నియోజకవర్గం నాలుగు ఉత్తర తెలంగాణ ఉమ్మడి జిల్లాల్లో ఉంటుంది. అంటే టీచర్స్ నియోజవర్గాలు రెండింటిని కలుపుకుంటే 13 జిల్లా, 42 అసెంబ్లీ స్థానాలు, 270 మండలాలు, ఆరు లోక్ సభ నియోజకవర్గాల పరిధిలో ఈ ఎన్నికలు జరిగాయి. అన్ని చోట్లా ప్రతి గ్రాడ్యుయేట్, టీచర్ ఓటర్‌ను చేరేలా పకడ్బందీ ప్రచార ప్రణాళికను .. ప్రతి ఒక్క ఓటర్‌ను మూడు, నాలుగు సార్లు కలిసేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేసి కిషన్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ వ్యూహాన్ని కాంగ్రెస్ అర్థం చేసుకోలేకపోయింది.. చేధించలేకపోయిందని.. ఫలితాలను బట్టి అర్థమవుతోంది. టీచర్స్ నియోజకవర్గంలో తొలి ప్రాధాన్యత ఓట్లతోనే కొమురయ్య గెలిచారు. పట్టబద్రుల నియోజకవర్గంలో అత్యంత హోరాహోరీగా జరిగినా ఓట్లు చీల్చే వ్యూహాలను కాంగ్రెస్ పార్టీ పాటించినా బీజేపీ విజయాన్ని ఆపలేకపోయారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు మరోసారి తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కిషన్ రెడ్డికి .. ఆ ఎన్నికలను ఎదుర్కొనే విషయంలో సమయం సరిపోలేదు. ఓ వైపు కేంద్ర మంత్రిగా ఈశాన్య రాష్ట్రాల గురించి పట్టించుకుంటూనే తెలంగాణలో ఎన్నికలు ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినప్పటికీ.. పార్టీ ఒక్క అసెంబ్లీ స్థానం నుంచి ఎనిమిది అసెంబ్లీ స్థానాలకు చేరింది. ఓటు బ్యాంక్ 14 శాతానికి చేరింది. అంతకు ముందు ఈ ఓటు బ్యాంక్ ఆరు శాతం వరకే ఉండేది. ఈ ఉత్సాహంతో కిషన్ రెడ్డి పార్లమెంట్ ఎన్నికలపై గురి పెట్టారు. ఐదు నెలల్లోనే పార్టీని ఆయన బలోపేతం చేశారు. మోదీ చరిష్మాను ఉపయోగించుకుని .. లోక్ సభ ఎన్నికల్లో గరిష్టంగా సీట్లు తీసుకురావడంలో సక్సెస్ అయ్యారు. ఎనిమిది పార్లమెంట్ సీట్లలో బీజేపీ తిరుగులేని విజయం సాధించింది. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల రెండో స్థానంలో నిలిచింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ఓటు బ్యాంక్ 35 శాతానికి పెరిగింది. అంటే అధికార కాంగ్రెస్ పార్టీతో సమానంగా ఉంది. లోక్ సభ ఎన్నికల్లో అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా వచ్చిన మెజార్టీలు చూస్తే.. 40 స్థానాల్లో బీజేపీ ఆధిక్యం లభించింది. ఆ తర్వాత ఇక వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేకుండా పోయింది. భారతీయ జనతా పార్టీలో కింది స్థాయి నుంచి ఎదిగిన నేత కిషన్ రెడ్డి. ఆయనకు పార్టీ భావజాలంపై, విధానాలపై పూర్తి స్థాయిలో అవగాహన ఉంటుంది. ఏ మాత్రం పార్టీ లైన్ దాటరు. ఇప్పటి వరకూ ఆయన వివాదాస్పదంగా చేసిన ఒక్క ప్రకటన ఉండదు. అలాగని పార్టీ విధానాలను బలంగా చెప్పలేదన్న అభిప్రాయం కూడా ఉండదు. బీజేపీ ఐడియాలజీని ఎంత బలంగా చెబుతారంటే..ఆయన మాటల్ని ఎవరూ వివాదాస్పదం చేయలేరు. అలాంటి రాజకీయంతోనే బీజేపీని బలోపేతం చేస్తూ వస్తున్నారు. ఇతర నేతలపై పరుషంగా మాట్లాడితేనో.. తిట్లందుకుంటేనో వార్తల్లో ఉంటామని.. దాని వల్ల పార్టీకి నష్టం జరుగుతుంది. అందుకే ఎప్పుడు అలాంటి రాజకీయం చేయరు. కానీ రాజకీయంగా ఎప్పుడూ పార్టీ విధానాలు, భావజాలం విషయంలో రాజీపడరు. తెలంగాణ బీజేపీకి అలాంటి పునాదులు వేసిన కిషన్ రెడ్డి .. ఇప్పుడు విజయాల పరంపరంలోనూ కీలక పాత్ర పోషిస్తున్నారు. తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడంలో కిషన్ రెడ్డి స్టైల్ ను జాతీయ నాయకత్వాన్ని కూడా ఆకర్షించింది. అందుకే పార్టీ పరంగా అయినా పాలన పరంగా అయినా కీలకమైన బాధ్యతల్ని అప్పగిస్తూ వస్తున్నారు. మొదటగా కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ చేశారు కానీ కొద్ది కాలానికే ఆయనకు కేబినెట్ మంత్రిగా ప్రమోషన్ లభించింది. ఐదుగురు సహాయ మంత్రులు కిషన్ రెడ్డి శాఖలను చూసేందుకు ఉండేవారు. వెంటనే మరోసారి మోదీ కేబినెట్ లో చోటు దక్కించుకున్నారు. కిషన్ రెడ్డి పనితీరుపై నమ్మకంతోనే కేంద్రమంత్రిగా ఉంటూనే తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కూడా కొనసాగించారు. మామూలుగా అయితే కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే.. పార్టీ పరమైన బాధ్యతల నుంచి విముక్తి చేస్తారు. రెండింటికి న్యాయం చేయలేరని అనుకుంటారు. కానీ కిషన్ రెడ్డి పనితీరుపై కేంద్ర పెద్దలకు ఉన్న నమ్మకం వల్ల ఆయనను కొనసాగించారు. గతంలో అమిత్ షా మాత్రమే జాతీయ అధ్యక్షుడిగా, కేంద్ర మంత్రిగా కొనసాగారు. ప్రధాని మోదీతో కలిసి కింది స్థాయి నుంచి కలిసి పని చేశారు కిషన్ రెడ్డి. ఆయన నిజాయితీ, కష్టపడే తర్వాత మోదీకి బాగా తెలుసు. జాతీయ నాయకత్వం మద్దతుతో కిషన్ రెడ్డి తెలంగాణలో బీజేపీని బలోపేతం చేస్తున్నారు. కిషన్ రెడ్డి దశాబ్దాల రాజకీయంలో అధికారంలో పదవులు చేపట్టింది చాలా తక్కువ. పార్టీ కార్యకర్త, పార్టీ నేతగానే ఎక్కువగా పని చేస్తూ వచ్చారు. తెలంగాణలో పార్టీ బలోపేతం వెనుక కిషన్ రెడ్డి వేసిన పునాదులే కీలకం. ఇప్పుడు ఆయనే తెలంగాణలో బీజేపీని అజేయశక్తిగా మారుస్తున్నారు. ఇప్పటికిప్పుడు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే.. బీజేపీదే విజయం అన్నంతగా తెచ్చారు. ఇప్పుడు బీజేపీ ఎదురుచూస్తోంది.. పోరాడుతోంది.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విజయం కోసమే. ఈ విజయం వెనుక కిషన్ రెడ్డి ముద్ర చాలా బలంగా కనిపిస్తుంది. అందులో సందేహం ఉండదు.

**మొదటి నుంచి కనిపించిన పోటీ**

భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించింది. ఉత్తర తెలంగాణ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపుతో అంజిరెడ్డి విజయం ఖరారైంది. అంజిరెడ్డికి 78,635 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డికి 73,644 ఓట్లు వచ్చాయి. బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణకు 63,404 ఓట్లు పడ్డాయి. అంజిరెడ్డి విజయం ఖరారు కావడంతో కౌంటింగ్ హాలు నుంచి నరేందర్ రెడ్డి వెళ్లిపోయారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి చివరి వరకూ గట్టిగా పోరాడారు. కౌంటింగ్ ఉత్కంఠగా సాగింది. మొదట్లో అంజిరెడ్డి ముందంజలో ఉన్నారు. కొన్ని రౌండ్లలో కాంగ్రెస్ అభ్యర్థికి మెజార్టీ ఓట్లు వచ్చాయి. తర్వాత మళ్లీ అంజిరెడ్డి ముందుకు వచ్చారు.బీఎస్పీ అభ్యర్థి ప్రసన్న హరికృష్ణ కూడా బలమైన పోటీ ఇచ్చారు. నామినేషన్లు పూర్తయ్యే నాటికి కాంగ్రెస్, బీజేపీ క్యాండిడేట్ల మధ్యే పోటీ ఉంటుందని అనుకున్నా.. ప్రసన్న హరికృష్ణ అనూహ్యంగా మిగతా ఇద్దరు క్యాండిడేట్లకు ప్రధాన ప్రత్యర్థిగా మారారు. రాష్ట్రంలో బీసీ నినాదం బలపడుతుండడం, చివరి రెండు రోజుల్లో బీఆర్ఎస్ లీడర్లు హరికృష్ణ కోసం పని చేయడంతో రేసులోకి వచ్చారు. నిజానికి ప్రసన్న హరికృష్ణ కాంగ్రెస్ తరపున పోటీ చేసేందుకు ప్రయత్నించినా అవకాశం రాలేదు. ఆ తర్వాత బీఆర్ఎస్ తరపున పోటీ చేయాలని కూడా ప్లాన్ చేశారు. అది కూడా వర్కౌట్ కాలేదు. దీంతో బీఎస్పీ తరఫున బరిలోకి దిగారు. కాంపిటీటివ్ బుక్స్ రచయితగా పేరున్న వ్యక్తి కావడంతో.. గ్రాడ్యుయేట్లకు అందులోనూ ప్రధానంగా నిరుద్యోగులకు ఆయన బాగా కనెక్ట్ అయ్యారు. చివరి నిమిషంలో బీఆర్ఎస్ పరోక్ష మద్దతు కూడా కలిసొచ్చినట్లయింది. కానీ ఆయన మూడో స్థానానికే పరిమితమయ్యారు. విజయం సాధించిన బీజేపీ విస్తృతంగా ప్రచారం చేసింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌తో పాటు ముగ్గురు ఎంపీలు, ఏడుగురు ఎమ్మెల్యేలు చేసిన ప్రచారం చేశారు. ఉత్తర తెలంగాణలో పెరిగిన బలం, నిరుద్యోగులు, ఉద్యోగుల్లో బీజేపీ పట్ల సానుకూల ధోరణి ఆ పార్టీ అభ్యర్థి విజయానికి దోహదపడ్డాయి

# చేయి జారిన సిట్టింగ్ సీటు

హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిగ్ షాక్ తగిలింది తాజాగా జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టుకు పోయింది. అందులో సిట్టింగ్ స్థానం కోల్పోవడం రేవంత్ సీటుకు ఎసరు తెచ్చేలా ఉంది. దేశ వ్యాప్తంగానే కాకుండా తెలంగాణలో కూడా రేవంత్ రెడ్డి సర్కారు పలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోన్న ప్రజలు మాత్రం కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదు. తాజాగా జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో ఒక్కంటే ఒక్క సీటు కూడా అధికార పార్టీ కైవసం చేసుకోలేక పోయింది. ఇక బీఆర్ఎస్ ఈ ఎన్నికలకు దూరంగా ఉన్నా, ఆ పార్టీ ఓటర్లు.. కాంగ్రెస్ పార్టీని నమ్మడం లేదనే విషయం స్పష్టమైంది. ఇక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంతో ప్రతిష్ఠాత్మకం తీసుకున్న ఈ ఎన్నికల్లో గ్రాడ్యుయేట్స్, ఉపాధ్యాయులు కాంగ్రెస్ పార్టీని ఛీ కొట్టారనే చెప్పాలి. ఉమ్మడి కరీంనగర్–ఆదిలాబాద్– నిజామాబాద్–మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. ఈ స్థానాన్ని భారతీయ జనతా పార్టీ దక్కించుకుంది. కాంగ్రెస్ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డిపై బీజేపీ అభ్యర్థి విజయ బావుటా ఎగరేసారు. ఇది అధికార కాంగ్రెస్ పార్టీ సిట్టింగ్ సీటు కావడంతో విమర్శలు ఎదుర్కుంటోంది. ఆరేళ్ల క్రితం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నెగ్గిన కాంగ్రెస్‌కు ఇప్పుడు అధికారంలో ఉన్నా ఎదురుదెబ్బ తగిలింది. సిటింగ్ స్థానం కావడం.. రాష్ట్రంలో పార్టీ అధికారంలో ఉన్నందున తప్పనిసరిగా గెలిచి తీరాలని అధిష్టానం పీసీసీకి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేసినా చివరికి ఓటమి తప్పలేదు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలను పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు ఓటర్ల దగ్గరకు వెళ్లి చెప్పినా ఫలితం లేక పోయింది.దీంతో సీఎం రేవంత్ కు కష్టకాలం మొదలైందనే చెప్పాలి. దీంతో ఆయన పై అసమ్మతి నేతలు ఒక్కొక్కరుగా తిరుగుబాటు చేయడానికి రెడీగా ఉన్నారు. ఇప్పటికే పక్క పార్టీ నుంచి వచ్చిన ప్యారషూట్ నేత అయిన రేవంత్ కు సీఎం కట్టబెట్టడం పై పార్టీని ఎంతో కాలంగా నమ్ముకున్న నేతలకు మింగుడు పడటం లేదు. అయితే అధిష్ఠానం వద్ద రేవంత్ రెడ్డి పలుకుబడి ఉండటం వలన ఏమి అనలేకపోయారు. అయితే పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 14 నెలల తర్వాత జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారంలో ఉండి కాంగ్రెస్ పార్టీ బొక్క బోర్లా పడటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కౌంట్ డౌన్ మొదలైందనే కామెంట్స్ రాజకీయంగా వినబడుతున్నాయి.

# ఎన్టీఆర్ తోడల్లుళ్ల ఆత్మీయ కౌగిలింత

## - విశాఖపట్నం లో వైభవంగా ప్రపంచ చరిత్ర పుస్తకావిష్కరణ
## - మూడు దశాబ్దాల తరువాత ఒకే వేదిక పై నారా దగ్గుబాటి

"చంద్రబాబుకు తనకు కు మధ్య ఏదేదో ఉందని రాస్తుంటారు, మాట్లాడుకుంటూ ఉంటారు! ఉన్న మాట వాస్తవమే కానీ, అదే జీవితం కాదు! అది గతం! మేమిద్దరం కలసిపోయాం! ఎటువంటి భేషజాలు లేవు! అందరం మంచిగా ఉండాలి! అందరికి మంచి జరగాలి. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని అభినందిస్తున్నాను. సమస్యలను అధిగమించడమే జీవితం! ఆశాజనక భవిష్యత్ కోసం కలిశాం! అలా అని రాజకీయాల్లోకి ఏమీ రావడం లేదు. పుస్తకాలు రాసుకుంటూ బతికేస్తాను" అని డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు తన మనసులోని మాటలు వెల్లడించారు. గురువారం విశాఖపట్నం గీతం యూనివర్సిటీ లో డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన "ప్రపంచ చరిత్ర" పుస్తక ఆవిష్కరణ మహోత్సవం వైభవంగా జరిగింది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, పూర్వ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు, రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, భరత్ పాల్గొన్నారు.ముందుగా రచయిత డా. దగ్గుబాటి వెంకటేశ్వరరావు ఉద్వేగభరితంగా మాట్లాడారు. భవిష్యత్ తరాల కోసం అనేక గ్రంథాలు అధ్యయనం చేసి ఈ ప్రపంచ చరిత్ర రాసినట్లు తెలిపారు. 30 ఏళ్ల తరువాత తన చేతిలోకి మైకు వచ్చిందని, అందుకే ఎక్కువ మాట్లాడుతున్నా అని వెంకటేశ్వరరావు నవ్వులు పూయించారు. మైక్ ఉందని కాదు గానీ, తనకు తక్కువ మాట్లాడటం, ఎక్కువ వినడం ఇష్టం అని, కానీ, ఇవాళ ప్రముఖుల ముందు, మీ ముందు మాట్లాడే అవకాశం చాలకాలం తరువాత వచ్చిందని, అందుకే మనసులో మాటలు చెప్పుకుంటున్నా అని ఆయన అన్నారు.

ముప్పవరపు వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ప్రపంచ చరిత్ర రాశారు సంతోషం. భారతదేశ చరిత్ర వక్రీకరిణ జరిగింది, వాస్తవాలను పరిశోధించి భారత దేశ చరిత్ర రాయమని దగ్గుబాటి వెంకటేశ్వరావుకు సూచించారు. ప్రపంచ చరిత్ర ను సరళమైన భాషలో పుస్తకరూపంలో తీసుకురావడం సంతోషకరం అభినందనీయం అన్నారు. అమ్మ భాష కళ్ళు అయితే, కళ్ళజోడు ఆంగ్ల భాష అని, ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులోనే వచ్చేలా చూడాలని చంద్రబాబును కోరారు. తాను పదవీ విరమణ మాత్రమే చేశానని, పెదవి విరమణ చేయలేదని చెప్పారు. పొలిటికల్ రిటైర్డ్ మాత్రమే కానీ నాట్ టైర్డ్ అన్నారు. చంద్రబాబు పరిపాలనాదక్షుడు, అభివృద్ధి కాముకుడు అని అభినందించారు. నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ తోడల్లుడు దగ్గుబాటి వెంకటేశ్వరరావు లోతైన అధ్యయనంతో అద్భుతంగా ప్రపంచ చరిత్ర రాశారని, ఆయన రచయిత కానీ రచయిత అని, గొప్ప సాహసం చేశారని అభినందించారు. ఇద్దరం ఎన్టీఆర్ దగ్గర కలసి పని చేశామని, ఎన్టీఆర్ తో స్ఫూర్తి పొందామన్నారు. వెంకటేశ్వరరావు డాక్టర్ ప్రాక్టీస్ చేయకుండా వైద్య మంత్రిగా ప్రాక్టీస్ చేశారని కొనియాడారు. డాక్టర్ అయి సినిమాలు కూడా తీసారని నవ్వించారు. ఎన్ని కష్టాలున్న తమ కుటుంబంలో జోవియల్ గా హ్యాపీగా సంతోషంగా కనిపించే ఒకే ఒక వ్యక్తి వెంకటేశ్వరరావు అని అభినందించారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ప్రస్తుతం పిల్లలతో ఆడుకోవడం, స్నేహితులతో విదేశీ షికార్లు, మధ్యాహ్నం పేకాటతో సంతృప్తికర జీవితం గడుపుతున్నారని ప్రసంశించారు. దగ్గుబాటి ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేస్తారని, అందుకు నిదర్శనం ప్రపంచ చరిత్ర పుస్తకం అని, ఆయన రాస్తారని ఊహించలేదన్నారు. ఈ పుస్తకం గురించి దగ్గుబాటి చాలా చెప్పారని, ఇంకా తాను చదవలేదని, అందుకే తనకు పూర్తిగా అర్థం కాలేదని, సమయం చూసుకుని తప్పకుండా చదువుతానని చంద్రబాబు అన్నారు. చరిత్ర ను వక్రీకరించకుండా ఉన్నది ఉన్నట్లు రాసానని చెప్పారు, ఇది అద్భుత పుస్తకం, ప్రతి ఇంట్లో ఉండాల్సిన పుస్తకంఅని మెచ్చుకున్నారు.నిర్మల సీతారామన్ మాట్లాడుతూగెలిచినవాళ్ళు చరిత్ర సరిగ్గా రాయగలరని, ఓడిన వాళ్ళు వక్రీకరిస్తారని, చరిత్ర రాయడం చాలా క్లిష్టం అన్నారు. ప్రపంచ చరిత్ర వాస్తవాలను వెంకటేశ్వరరావు పూర్తిగా ఔపాసన చేసుకుని నిమగ్నమై స్పష్టంగా రాసారని, చదవాలనే ఆసక్తి పెంచారని అభినందించారు. ఐదు సార్లు ఎమ్మెల్యే, రెండు సార్లు ఎంపి గా చేసిన వెంకటేశ్వరరావు తన జీవితాన్ని తనకిష్టంగా మలచుకున్నారని ప్రసంశించారు. భారత దేశ చరిత్ర రాసిన వాళ్ళు సరిగా రాయలేదని, రాసిన మంచి పుస్తకాలు మాత్రం పాపులర్ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

## మద్యం మత్తులో యువకుడి హత్య

సికింద్రాబాద్ : చిలకలగూడ పిఎస్ పరిధిలో నగేష్ అనే యువకుడు హత్య కు గురయ్యాడు. స్నేహితుల మధ్య జరిగిన ఘర్షణలో నగేష్ ను చెక్క కర్రతో కొట్టి నర్సింగ్ హతమార్చినట్లు పోలీసులు తెలిపారు. తరుణి సూపర్ మార్కెట్ సమీపంలో పెళ్లి ఊరేగింపు జరుగుతున్న క్రమంలో బ్యాండ్ మేళం వాయించే నలుగురు యువకులు మద్యం సేవించారు. ఉప్పరబస్తీ ప్రాంతానికి చెందిన నాగేష్, నర్సింగ్ తో పాటు మరో ఇద్దరు స్నేహితులు మద్యం సేవించిన అనంతరం వారి మధ్య ఘర్షణ చోటు చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. మాట మాట పెరగడంతో క్షణికావేశంలో నర్సింగ్ చెక్క కర్రతో నగేష్ పై దాడికి పాల్పడ్డాడు. నగేష్ తలకు తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిగా అతని గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఘటన స్థలికి చేరుకున్న పోలీసులు నగేష్ ను చంపిన నర్సింగ్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా.. ముగ్గురు మృతి

ఏలూరు : రమణ ట్రావెల్స్ కు చెందిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడిన ఘటనలో ముగ్గురు మృతి చెందారు . ఏలూరు చొదిమెళ్ల వద్ద లారీని ఢీకొట్టి బస్సు బోల్తా పడింది. బస్సు లో ప్రయాణిస్తున్న ముగ్గురు మృతి చెందారు .బస్సు డ్రైవర్ కు తీవ్ర గాయాలయ్యాయి బస్సు డ్రైవర్ తో పాటు బస్సులో ప్రయాణిస్తున్న 13 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులలో 9 మంది మహిళలు ఉండగా నలుగురు పురుషులు ఉన్నారు వీరిలో బస్సు క్లీనర్ గా పనిచేస్తున్న వ్యక్తి కూడా ఉన్నాడు సమాచారం అందుకున్న 108 సిబ్బంది క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు .పోలీసులు హైవే సిబ్బంది రెస్క్యూటివ్ బస్సును రోడ్డుకు అడ్డంగా పడి ఉన్న బస్సును క్రేన్ సహాయంతో తొలగించారు. బస్సు రోడ్డుపై బోల్తా కొట్టడంతో కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. బస్సు ను తొలగించి పోలీసులు ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## బొలెరో బోల్తా పడి ఒకరు మృతి..పలువురికి గాయాలు

వరంగల్ : వరంగల్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం పడింది. కూలి పనులకు వెళ్తున్న బొలెరో వాహనం బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందారు. 28 మందికి గాయాలు అయ్యాయి. వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండా కు చెందిన కూలీలు పనుల నిమిత్తం వేరే ప్రాంతానికి వెళుతుండగా వాహనం బోల్తా పడింది. నర్సంపేట మండలం ఇటుకాల పల్లి వద్ద ప్రమాదం జరిగింది. తెల్లవారుజామున ఘటన జరిగింది. డ్రైవర్ పరిమితికి మించి వాహనంలో ఎక్కించుకున్నట్లు సమాచారం.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పై జగన్ అనుచిత వ్యాఖ్యలు

పిడుగురాళ్ల : ఎదుటి వ్యక్తిని గౌరవించలేని జగన్ మోహన్ రెడ్డి, అధికారం, అహంకారంతోని విర్రవీగి 151 సీట్ల నుంచి 11 సీట్లకు వచ్చినా గానీ, ఎదుటి మనిషి పట్ల ఇప్పటికి కూడా గౌరవించే విధానంలో ఎక్కడా కూడా మార్పు రాలేదు అని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి ఇంకా అధికారంలోనే ఉన్నామనే భ్రమలో నోటికి వచ్చినట్టు మాట్లాడుతున్నాడు అన్నారు. వైసిపి అధికారంలో ఉండగా అవినీతి, అక్రమాలు, అహంకారంతో విర్రవీగటమే కాకుండా ఆనాడు చంద్రబాబునాయుడు ని, లోకేష్ ని,పవన్ కళ్యాణ్ ని, వారి కుటుంబ సభ్యులను కూడా ఇష్టం వచ్చినట్లు మాట్లాడటమే కాకుండా, ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడుని అక్రమ అరెస్టు చెయ్యడం వల్ల రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని అధికారములో నుంచి దించి వేయడమే కాకుండా, ప్రతిపక్ష హోదా కూడా రాకుండా 11 సీట్లకే పరిమితం చేసినప్పటికీ జగన్మోహన్ రెడ్డికి ఇంకా సిగ్గు రాలేదు అని అన్నారు. డిప్యూటీ సీఎం గా ప్రభుత్వంలో ప్రముఖమైన స్థానంలో ఉన్న ఒక వ్యక్తిని పట్టుకొని ఆ విధంగా మాట్లాడడమనేది దిగజారుడుతనం అన్నారు.

## 22ఎ నుండి ప్రయివేట్ భూముల తొలగింపు

**గ్రామకంఠంలోని భూములకు కూడా విముక్తి**

**అభ్యంతరం లేని అక్రమిత భూముల క్రమబద్ధీకరణకు ఏడాది పాటు సమయం**

**శాసనసభలో రాష్ట్ర రెవెన్యూ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్**

అమరావతి: పేదలకు, నిజమైన భూ యజమానులకు న్యాయం జరగలానే లక్ష్యంతో 22 ఏ నుండి ప్రయివేట్ భూములను తొలగించాని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ఇందుకోసం గత నెల 17వ తేదీన మెమోను విడుదల చేశామని, నిషేధ ఆస్తుల జాబితా నుండి ప్రయివేట్ భూములను ఎలా తొలగించాలనేది స్పష్టంగా అందులో తెలిపామని చెప్పారు. ఈమేరకు అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. గురువారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ అలాగే పంచాయతీల్లో గ్రామ కంఠాల్లో ఉండే ప్రయివేట్ వ్యక్తుల ఆస్తులను కూడా నిషేధ జాబితా నుండి తొలగించాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. దీనికి సంబంధించి 2015లోనే అప్పటి కూటమి ప్రభుత్వం 187 జీవోను ఇచ్చిందని, పంచాయతీలకు చెందిన సామాజిక ఆస్తులు మినహా మిగిలిన ఆస్తులను నిషేధ జాబితా నుండి తొలగిస్తూ ఆ జీవో ఇచ్చారని చెప్పారు. అయితే గత ప్రభుత్వం రీ సర్వే చేసిన సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో 4,157 ఎకరాలను నిషేధ జాబితాలో పెట్టారని, దీని వల్ల సామాన్యులు చాలా ఇబ్బందులు పడ్డారని చెప్పారు. ఈ నేపథ్యంలో గ్రామ కంఠంలోని ప్రయివేట్ ఆస్తులను పరిశీలించి నిషేధ జాబితా నుండి తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. కాగా రాష్ట్ర వ్యాప్తంగా అభ్యంతరం లేని ప్రభత్వ భూములను ఆక్రమించుకొని ఇల్లు కట్టుకున్న వారికి క్రమబద్ధీకరణ చేస్తున్నామని, వీరికి ఏడాదిపాటు సమయం ఇచ్చామని, వీరంతా ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకోవాలని చెప్పారు. గత ప్రభుత్వం భూముల రీ సర్వేను ఫార్సుగా మార్చిందని, సరిహద్దు రాళ్లపై, పాస్ పుస్తకాలపైన బొమ్మలు వేసుకోవాలనే కాంక్షతో రీ సర్వేను తప్పుల తడకగా మార్చిందని విమర్శించారు.

## చిత్తనూరి శ్రీనివాస్‌ని కలిసిన మరిపెడ ప్రెస్ క్లబ్ కమిటీ


**వేద న్యూస్, మరిపెడ :**

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ఇటీవల నిర్వహించిన ప్రెస్ క్లబ్ ఎన్నికలలో, ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ప్రెస్ క్లబ్ అధ్యక్ష ఉపాధ్యక్షులు, ప్రెస్ క్లబ్ బాధ్యులు శనివారం కురవిలోని బాస్కర నిలయంలో, టీ.యు. డబ్ల్యూ.జె (ఐ.జె.యు) జిల్లా అధ్యక్షులు, చిత్తనూరి శ్రీనివాస్ ని మర్యాద పూర్వకంగా కలిసి, వారిని శాలువాలు,బొకేలతో సత్కరించారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన ప్రెస్ క్లబ్ బాధ్యులను చిత్తనూరి శ్రీనివాస్ అభినందించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిలా ఉంటూ, ప్రజా సమస్యలను బహిర్గతం చేస్తూ, బాధిత ప్రజల పక్షాన నిలుస్తూ, జర్నలిజం గౌరవాన్ని ఇనుమడింపజేసేలా బాధ్యతలు నిర్వర్తించాలని సూచిస్తూ పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బోడా నాగేందర్, మరిపెడ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మూడ్. శ్రీ కుమార్, ఉపాధ్యక్షులు తప్పెట్ల సురేష్, చింత వెంకన్న, బానోత్ ప్రవీణ్, గండి.నాగరాజు ప్రధాన కార్యదర్శి మహేందర్, సహాయ కార్యదర్శి భాష్పంగు వెంకన్న, సిలువేరు.ఉపేందర్, కోశాధికారి డాక్టర్ డి ఎస్ రాజు, నిర్వహణ కార్యదర్శి బోడా శ్రీనివాస్, సభ్యులు అశోక్, షనావాజ్,సోమన్న ఈ సి మెంబర్స్ దేవరశెట్టి లక్ష్మీనారాయణ,సత్య శ్రీనివాస్ ,షేక్ యాకూబ్ పాషా, అఫ్జల్ ఖాన్,అలవాల ఉమేష్ మరియు సభ్యులు పాల్గొన్నారు.



# కమలం అంటే పువ్వు కాదు... వైల్డ్ ఫైరేనా..

**ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు చేదు అనుభవం**



హైదరాబాద్ : తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికలు చాలా విషయాలను చెబుతున్నాయి. ముఖ్యంగా తెలంగాణ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లు స్పష్టమైన సిగ్నల్స్ అన్ని పార్టీలకు పంపించారు. ఇక్కడ మూడు స్థానాలకు ఎన్నికలు జరిగితే రెండింటిని బీజేపీ గెలుచుకుంది. ఇది అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి డేంజర్ బెల్స్ లాంటి ఫలితాలు. అందుకే కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా రేవంత్ రెడ్డి మేల్కోవాల్సిన టైం వచ్చిందని అంటున్నారు విశ్లేషకులు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతోంది. ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరు ప్రధానమైన గ్యారంటీలు ప్రజలకు ఇచ్చింది. వాటిని అమలు చేయడంలో తడబడుతోంది. అదే ఇప్పుడు వచ్చిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలపై స్పష్టంగా కనిపించింది. మహిళలకు ఉచిత బస్ హామీ ఒక్కటి తప్ప వేరే పథకాలు ఏవీ కూడా ప్రజలకు సరిగా అందడం లేదన్నది వినిపిస్తున్న మాట. అందుకే తాము ప్రజల్లోకి వెళ్లలేకపోతున్నామని కాంగ్రెస్ నేతలే అంటున్నారు. వాటిని రూఢీ చేశాయని ఎమ్మెల్సీ ఎన్నికలు అనేది వారి అభిప్రాయం. అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయడానికి ఆపసోపాలు పడుతోంది. వచ్చిన రోజే మహిళలకు ఫ్రీ బస్ పథకాన్ని అమలు చేసింది. తర్వాత ఆరోగ్య శ్రీలో రోగాల సంఖ్యతోపాటు అందులో కవర్ అయ్యే సొమ్మును కూడా పెంచింది. అక్కడికి ఏడాది తర్వాత రైతు రుణమాఫీ అమలులోకి తీసుకొచ్చింది. ఇప్పుడు రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, మిగతా పథకాలు అమలువరిచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. భారీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఖాళీ ఖజానా చూసి నివ్వెరపోయిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. ఆర్థిక స్థితిగతులు తెలియకుండా హామీలు ఇవ్వడం ఏంటనే విమర్శ కూడా ఉండనే ఉంది. అందుకే ప్రజలు కాంగ్రెస్ పాలన పట్ల సంతృప్తికరంగా లేరని అంటున్నారు. అదే ఎమ్మెల్సీ ఎన్నికల ఓటింగ్‌లో స్పష్టమైంది. ప్రజల్లో ఉన్న కాస్త అసంతృప్తిని మరింతగా మండేలా ప్రతిపక్షాల ప్రచారం చేసిందని చెప్పాలి. ఓవైపు బీఆర్ఎస్, మరోవైపు బీజేపీ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైంది. కాంగ్రెస్ డీఎన్ఏలో ఉన్న కుమ్ములాటలు ఇక్కడ కూడా సర్వసాధారణైపోయాయి. బయటకు అందరూ ఒక్కటిగా ఉన్నట్టే కనిపిస్తున్నప్పటికీ లుకలుకలు మాత్రం లోచెదలా పార్టీని, ప్రభుత్వాన్ని బలహీనపరుస్తున్నాయన్నది నిజం. ఎన్నికల తర్వాత పార్టీ బలోపేతానికి కానీ, ప్రభుత్వంపై వస్తున్న విమర్శలను తిప్పి కొట్టే ప్రతి వ్యూహం కాంగ్రెస్‌కు లేకుండా పోయింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఆ పార్టీకి ముగ్గురు ఇన్‌ఛార్జ్‌లు మారారు. కానీ పార్టీలో మాత్రం ఎలాంటి మార్పు రాలేదు. ప్రత్యర్థులు దూసుకొస్తుంటే కాంగ్రెస్ నేతలు మాత్రం తమపై తాము కత్తులు దూసుకుంటున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓడిపోవడానికి ఇది కూడా ఓ కారణం. అన్నింటి కంటే ముఖ్యం మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసింది ఏదో తాయిలాలకు ఆశపడి వాళ్లు కాదు. అక్షరాస్యులు. అందరి కంటే ప్రభుత్వంపై వీరు పెట్టుకున్న ఆశలే ఎక్కువ. నిరుద్యోగ భృతి, ఉద్యోగ క్యాలెండర్ వంటి హామీలు పట్టభద్రులకు ఇచ్చింది కాంగ్రెస్, ఉపాధ్యాయులకు కూడా చాలా హమీలు ఇచ్చింది. ఏ హామీని కూడా నిలబెట్టుకోలేకపోయింది. ఇలాంటి చేదు ఫలితాలకు ఇవి కూడా మరో కారణం. అందుకే వీరు పంపించిన సిగ్నల్స్ కాంగ్రెస్ ప్రభుత్వానికి మేల్కొలుపు అంటూ విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ సర్కారు ఉన్నప్పుడు పట్టభద్రుల స్థానానికి ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో వైసీపీ అభ్యర్థి ఓడిపోయారు. ఆ స్థానంలో టీడీపీ అభ్యర్థి విజయం సాధించారు. దీనిపై అప్పటి అధికార పార్టీ నేతలు మాట్లాడుతూ.... వాళ్లు తమ ఓటర్లు కారని అందుకే ఓడిపోయామన్నారు. తమ ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన వాళ్లు మాత్రమే వేరే ఉన్నారని వాళ్లే వచ్చే ఎన్నికల్లో తమకు ఓట్లు వేస్తారని భ్రమ పడ్డారు. కానీ డిగ్రీ చేసిన వాళ్లు మరికొందర్ని ఇన్‌ఫ్లూయెన్స్ చేస్తారని, వారి ఫ్యామిలీ మెంబర్స్ కూడా పథకాలు అందుకున్న వాళ్లే అన్న సంగతి మర్చిపోయారు. ఇదే వారి ఓటమికి మొదటి అడుగు వేసేలా చేసింది. ఇప్పటి వరకు ప్రభుత్వంలో, పార్టీలో రేవంత్ రెడ్డి ఏం చెబితే అది జరిగింది. మొత్తం తానే ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారు. ఇప్పుడు ఈ ఓటమి ఆయన అధికారాలకు కత్తెర వేసే ఛాన్స్ లేకపోలేదనే వాదన ఉంది. ఆయనకు బయట శత్రువులు కంటే లోపల అంటే పార్టీలో ఉన్న ప్రత్యర్థులే ఎక్కువగా ఉన్నారు. అది ఆయన కేరీర్‌ను ప్రమాదంలోకి నెట్టేస్తుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రేవంత్‌పై అధిష్ఠానానికి నమ్మకాలు సన్నగిల్లుతున్నాయనే ప్రచారం నడుస్తోంది. అపాయింట్‌మెంట్‌లు కూడా దొరకడం లేదనే మాటలు కూడా వినిపించాయి. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను విశ్లేషించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. తప్పులు జరగడం సహజమని వాటిని తెలుసుకొని సరి చేసుకొని ముందడుగు వేయడమే అసలైన నాయకత్వ పటిమకు నిదర్శనమని అంటున్నారు. ఓవైపు కాంగ్రెస్‌పై ప్రజల్లో అసంతృప్తి పెరగడమే కాకుండా బీజేపీ పట్ల ఆదరణ పెరుగుతోందనే భావన బలపడటం ప్రభుత్వానికి మంచిది కాదని కాంగ్రెస్ నేతలు అభిప్రాయపడుతున్నారు. బీజేపీని లైట్ తీసుకుంటే అసలకే ఎసరు వస్తుందని హెచ్చరిస్తున్నారు.

## 10 రోజుల్లో ఎల్ఆర్ఎస్ పరిష్కారం

హైదరాబాద్ : అనుమతిలేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ (ఎల్ఆర్ఎస్) కోసం ఎదురుచూస్తున్న వారికి హెచ్ఎండీఏ గుడ్‌న్యూస్ చెప్పింది. దరఖాస్తులను పరిష్కరించేందుకు వేగంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపింది. రుసుము చెల్లించిన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను కేవలం 10 రోజుల్లోనే పరిష్కరిస్తామని చెప్పింది.క్రమబద్ధీకరణ ఫీజు, ప్రో రేటా ఓపెన్ స్పేస్ రుసుమును మార్చి 31గా చెల్లించిన వారికి 25 శాతం డిస్కౌంట్ ఇస్తున్నట్లు తెలిపింది. డిస్కౌంట్ కావాలనుకున్న అర్హులు ఆలోపు అప్లై చేసుకోవాలని చెప్పింది.పలు కారణాల వల్ల అప్లికేషన్‌ను తాము తిరస్కరిస్తే ప్రాసెసింగ్ చార్జీల కింద 10 శాతం మినహాయించుకుని, మిగతా 90 శాతాన్ని దరఖాస్తుదారుడికి ఇస్తామని తెలిపింది. నిషేధిత లిస్టులోలేని భూములతో పాటు చెరువులు, కుంటలు వంటివాటికి 200 మీటర్ల పరిధిలోలేని ప్లాట్ల అప్లికేషన్లకు ఆటోమేటిక్‌గా ఫీజుకు సంబంధించిన వివరాలు వస్తాయి.వాటి పరిధిలోకి వచ్చే అప్లికేషన్లు రెవెన్యూ, నీటిపారుదల శాఖలకు పంపుతారు. ఓపెన్ స్పేస్ రుసుము కట్టకుండానే ఎల్ఆర్ఎస్‌కు అప్లై చేసుకోవచ్చు. క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించొచ్చు. ఇటువంటి అప్లికేషన్లకు డిస్కౌంట్ మాత్రం రాదు. అలాగే, భవన నిర్మాణం సమయంలో ప్రో-రేటా ఓపెన్ స్పేస్ రుసుమును చెల్లించాల్సి వస్తుంది. డిస్కౌంట్ కావాలనుకుంటే ఆ రెండు రుసుములను కలిపి చెల్లించడం మంచిది.

ఇలా స్టేటస్ తెలుసుకోండి
ఎల్ఆర్ఎస్ పోర్టల్ ఓపెన్ చేయండి
సిటిజన్ లాగిన్ కింద మీ మొబైల్ నంబరు ఎంటర్ చేయండి
మీకు వచ్చే ఓటీపీతో లాగిన్ అవ్వండి
మీ అప్లికేషన్ స్టేటస్ వస్తుంది
దరఖాస్తును తిరస్కరిస్తే కారణాలు కూడా అందులో ఉంటాయి
అప్లికేషన్ రిజెక్ట్ కాకపోతే పోర్టల్‌లో ఫీజు చెల్లించాలి
క్రమబద్ధీకరణ ఫీజు, ఓపెన్‌స్పేస్ ఛార్జీలు కలిపి చెల్లిస్తే 25 శాతం రాయితీ వస్తుంది

## కాంగ్రెస్ లో చిచ్చు పెట్టేసిన మల్లన్న



హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో బీసీ నేతల ఆరోపణలు క్రమంగా పెరుగుతున్నాయి. పార్టీ నుంచి సస్పెండ్ అయిన తీన్మార్ మల్లన్న ప్రెస్ మీట్ పెట్టి సంచలన ఆరోపణలు చేశారు. తనను కాంగ్రెస్ నుంచి పంపించడం ద్వారా బీసీ ఉద్యమం ఆగిపోతుందని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని అన్నారు. ఇప్పుడు వచ్చిన బీసీ ఉద్యమం మామూలుది కాదని స్పష్టం చేశారు. కులగణన తప్పుల తడక అని తాను నిరూపిస్తానన్నారు. సర్వే విష యం లో ముఖ్యమంత్రికే చిత్తశుద్ధి లేదని విమర్శించారు. అగ్రకులాలను ఎక్కువ చేసి చూపించారని ఆరోపించారు. సీఎం కుర్చీకి పునాది వేసింది తానేనన్నారు. మహబూబ్ నగర్‌లో వంశీచంద్ రెడ్డి ఓటమికి రేవంత్ కారణమని కూడా ఆరోపించారు. మల్లన్న ఆరోపణలపై మరో సీనియర్ నేత మధుయాష్కీ స్పందించారు. రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న సన్నిహితుడన్నారు. ఆయన ఆరోపణలపై రేవంత్, పీసీసీ చీఫ్ వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీలో రెడ్లు, అగ్రకులాల వాళ్లు ఎలాంటి క్రమశిక్షణ ఉల్లంఘన పనులు చేసినా చర్యలు తీసుకోరని.. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డే క్రమశిక్షణ తప్పాడన్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మేఘా రెడ్డిపై బహిరంగంగా ఆరోపణలు చేశాడు.. మరి క్రమశిక్షణ సంఘం అధ్యక్షుడిపై క్రమశిక్షణ చర్యలు ఉండవా అని ప్రశ్నించారు. కులగణన మీద బీసీ నాయకులతో రేవంత్ రెడ్డి మీటింగ్ పెడితే దానికి జానారెడ్డిని, కేశవరావును పిలిచారు కానీ బీసీ నాయకుడినైనా తనను మాత్రం పిలవలేదన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తన ఓటమికి సీఎం రేవంత్ రెడ్డి కారణం అంటూ చేసిన వ్యాఖ్యలను వంశీచంద్ రెడ్డి ఖండించారు. మహబూబ్‌నగర్ నుంచి ఎంపీగా పోటీ చేయాలన్నది అధిష్ఠానం నిర్ణయమని తన గెలుపు కోసం సీఎం రేవంత్ రెడ్డి ఎంతో శ్రమించారన్నారు. బీఆర్ఎస్, బీజేపీ కుమ్మక్కు రాజకీయాల్లో భాగంగానే మహబూబ్ నగర్‌లో బీజేపీ గెలిచిందని అన్నారు. కేసీఆర్ లాంటి నేతలు ఎంపీగా పని చేసిన మహబూబ్‌నగర్ సిట్టింగ్ సీట్లో బీఆర్ఎస్ డిపాజిట్ కోల్పోయి బీజేపీకి మద్దతు ఇవ్వడం వల్లనే తాను ఓడిపో?యనన్నారు. తీన్మార్ మల్లన్న తనపై చేసిన ఆరోపణలను జానారెడ్డి ఖండించారు. కులగణన అంశంలో తన పాత్ర లేదని.. మల్లన్న గాలి మాటలు మాట్లాడితే కుదరదన్నారు. తనను ఎవరు తిట్టినా పట్టించుకోనని.. ప్రత్యేక్ష రాజకీయాలకు తాను దూరమన్నారు. సలహాలు అడిగితే ఇస్తానని తెలిపారు. పరిపాలన చేసే వారు సైతం ఆడిగితేనే సలహాలు, సూచనలు ఇస్తానని అన్నారు. మొత్తంగా తీన్మార్ మల్లన్న రేవంత్, కాంగ్రెస్ పార్టీపై చేసిన ఆరోపణలు కలకలం రేపాయి. ఈ వేడి మరికొద్ది రోజులు కొనసాగే అవకాశం ఉంది.

## మహిళా ఉద్యోగులకు ఫుల్ డిమాండ్

హైదరాబాద్ : భారత్ జాబ్ మార్కెట్ గణనీయమైన పురోగతి కనిపిస్తున్నట్లు తాజా గణాంకాలు చెబుతున్నాయి. గత ఏడాదితో పోల్చితే 2025 లో మహిళలకు ఉద్యోగ అవకాశాలు 48% పెరిగినట్లు ఫౌండిట్ నివేదిక వెల్లడించింది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ), బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ), మానుఫ్యాక్చరింగ్, హెల్త్‌కేర్ వంటి కీలక పరిశ్రమల్లో ఈ వృద్ధి కనిపిస్తున్నట్లు పేర్కొంది. అంతేకాకుండా ప్రస్తుతం వస్తున్న కొత్త టెక్నాలజీలో నిష్ణాతులైన వారికి జాబ్ మార్కెట్లో విపరీతమైన డిమాండ్ కూడా ఉంది. ఇవన్నీ మహిళకు ఎక్కువ ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తున్నట్లు ఫౌండైట్ ఎఖ-మార్కెటింగ్ అనుపమ భీమ్రాజ్కు అంటున్నారు. ఆఫీస్ నుంచి చేసే ఉద్యోగాల్లో 55 శాతం పెరుగుదల గమనించాం. ఇది యజమాని ప్రాధాన్యతలలో మార్పును సూచిస్తుంది. జీతం సమానత్వం, అభివృద్ధి చెందుతున్న పని-మోడ్ ప్రాధాన్యతలు వంటి రంగాలలో సవాళ్లు కొనసాగుతున్నప్పటికీ.. 2025లో మహిళల శ్రామిక శక్తి భాగస్వామ్యం ప్రోత్సాహకరంగా ఉందని ఆమె అన్నారు.2025లో మహిళా ఫ్రెషర్స్ కి ఉద్యోగాలు ఇచ్చేందుకు కంపెనీలు సిద్ధంగా ఉన్నట్లు ఫౌండిట్ నివేదిక చెబుతుంది. 0 నుంచి 3 ఏళ్ల అనుభవం ఉన్న మహిళలకు 53 శాతం ఉద్యోగ అవకాశాలు, 4 నుంచి 6 యేళ్ల అనుభవం ఉన్నవారికి 32 శాతం ఉద్యోగ అవకాశాలు.. ఇలా అనుభవ స్థాయిలు పెరిగేకొద్దీ ప్రాతినిధ్యం తగ్గుతుంది. ఇక 7 నుంచి 10 యేళ్ల అనుభవం ఉన్నవారికి 11 శాతం, 11 నుంచి 15 యేళ్ల అనుభవం ఉన్న వారికి 2 శాతం, 15 కంటే ఎక్కువ యేళ్ల అనుభవం ఉన్నవారికి కేవలం 1% మాత్రమే ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. మొత్తంగా ఫ్రెషర్స్‌కి ఈ ఏడాది బాగా కలిసివచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ, హ్యూమన్ రిసోర్సెస్ (హెచ్ఆర్, మార్కెటింగ్‌లో మొత్తం ఉద్యోగాల్లో మహిళలకు దాదాపు 25 శాతం డిమాండ్ ఉంది.వైట్-కాలర్ వర్క్‌ఫోర్స్‌లో ఐటీలో అత్యధికంగా 23%, ఆ తర్వాత బీఎఫ్ఎస్ఐలో 11%, విద్యలో 6% మహిళలు యజమానులుగా కొనసాగుతున్నారు. రంగాల వారీగా పోల్చి చూస్తే ఐటీ/కంప్యూటర్లు-సాఫ్ట్‌వేర్ రంగాల్లో మహిళలు యజమానులుగా కొనసాగుతున్నప్పటికీ దీని వాటా ఫిబ్రవరి 2024లో 36% ఉంటే ఫిబ్రవరి 2025లో 34%కి స్వల్పంగా తగ్గింది. ఇక మహిళా నియామకాలు, సిబ్బంది ఉద్యోగాల్లో 24% నుంచి 20%కి, బీఎఫ్ఎస్ఐ 23% నుంచి 21%కి తగ్గాయి. అయితే అడ్వర్‌టైజ్‌మెంట్లు, మార్కెట్ రీసెర్చ్, పబ్లిక్ రిలేషన్స్, ఈవెంట్స్ రంగాల్లో మాత్రం మహిళల భాగస్వామ్యం 8% నుంచి 11%కి పెరిగాయి. అలాగే ఇంజనీరింగ్, ఉత్పత్తి రంగాల్లో కూడా 6% నుంచి 8%కి పెరిగాయి. అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాలలో మహిళల భాగస్వామ్యం పెరగడం మరొక ముఖ్యమైన ధోరణి. ప్రస్తుతం 26% మంది మహిళలు ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డేటా సైన్స్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి స్పెషల్ టెక్నాలజీ విభాగాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. అలాగే దేశంలో ప్రధాన మెట్రోపాలిటన్ నగరాలు (టైర్ 1) వెలుపల మహిళా నిపుణుల సంఖ్య పెరుగుతోంది. నివేదిక ప్రకారం.. 2025లో టైర్ 1 నగరాల్లో మహిళలు ఉద్యోగాలలో 41% ఉంటే.. నాసిక్, సూరత్, కోయంబత్తూర్, జైపూర్ వంటి టైర్ 2, టైర్-3 నగరాల్లో 59% ఉన్నారు. ఇది కంపెనీల నియామక వ్యూహాలలో మార్పును సూచిస్తుంది.



## జాతరను విజయవంతం చేయండి

- మార్చి 12 నుంచి శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు
- వాల్ పోస్టర్ ,ప్రచార వాహనాలు ప్రారంభం
- దేవాలయ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

మార్చి 12నుంచి 14వరకు వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాల సందర్భంగా ప్రతి ఏడాది హోలీ పండగ ముందు మూడు రోజుల నుండి జాతర కార్యక్రమం ప్రారంభమవుతుందని దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం రామలింగేశ్వర స్వామి టెంపుల్ ప్రాంగణంలో జాతరకు సంబంధించి వాల్ పోస్టర్లు, ప్రచార రథాలు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వందల సంవత్సరాల క్రితం నుండి ఆమనగల్లు గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ప్రతి ఏడాది అంగరంగ వైభవంగా జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జరిగే జాతర కార్యక్రమానికి దూర ప్రాంతాల నుండి దాదాపు 20 వేల మందికి పైగా నల్లగొండ,సూర్యాపేట జిల్లాల నుండి భక్తులు పాల్గొంటారని తెలిపారు. జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీలు,ఎడ్ల పందాలుఎడ్ల పందాలు, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి మహిళా కోలాటం,డప్పు ప్రదర్శన, క్యారమ్,చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మార్చి 12 న స్వామివారి గణపతి పూజ రుద్రభిషేకం,13 న స్వామి అమ్మవార్లను పెళ్లి కుమార్ని పెళ్లి కూతుర్ని చేయుట.స్వామి వార్ల కళ్యాణం, అగ్నిగుండాలు,భద్రకాళి అమ్మవారికి బోనాలు సమర్పిస్తారు. ఊరేగింపు కార్యక్రమం,జబర్దస్త్ బృందం టీమ్ ఆది,శాంతి స్వరూప్ సింగర్లచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్టిసి రాష్ట్ర కార్యదర్శి బంటు చొక్కయ్య గౌడ్, మేక మాణిక్యం,వల్లంపట్ల అబ్రహం,ఉప సర్పంచ్ కుల సైదులు, వార్డ్ నెంబర్లు మాజీ మెరుగు జానీ,పటేల్ వెంకన్న,పెరుమాళ్ళ రమేష్,బంటు సైదులు, ముండ్ల కళ్యాణ్. నార్ల అజయ్, వలంపట్ల ప్రవీణ్,ముండ్ల గంగయ్య, గోపాల్,కోల మల్లయ్య, నర్సయ్య, కోటయ్య,ఎల్.సైదులు,వీరేందర్,మిర్యాల వెంకటేశ్వర్లు,అమృతయ్య దేవాలయ కమిటీ సభ్యులు పేరుమాళ్ల జోజి,బిక్షం, సతీష్,యగంధర్, గ్రామ ప్రజలు యువత తదితరులు పాల్గొన్నారు.




## ప్రతిభను ప్రదర్శించడానికి 'ఓపెన్ హౌస్'

**వేద న్యూస్, కరీమాబాద్ :**

వరంగల్ కరీమాబాద్‌లోని బ్రిలియంట్ హైస్కూల్ లో 2024-25 విద్యా సంవత్సరానికి విద్యార్థుల విద్యా ప్రతిభను ప్రదర్శించడానికి ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. విద్యార్థులు తమ అభ్యాస ప్రక్రియను మెరుగుపరచడానికి అన్ని సబ్జెక్టుల్లో 105ం ప్రాజెక్ట్ నమూనాలను అభివృద్ధి చేశారు. అన్ని సబ్జెక్టు ఉపాధ్యాయులు, విద్యార్థులు , తల్లిదండ్రులు పిల్లలు తమ ప్రాజెక్టులను విజయవంతంగా అమలు చేయడానికి చాలా తెలివిగా పనిచేశారు. హైదరాబాద్‌లోని వన్ లెర్న్ అకాడెమిక్స్ నుండి రీజినల్ మేనేజర్ రత్నజ్యోతి రుద్ర ఈ గొప్ప కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైనారు. ఇదే కార్యక్రమంలో మహిళా పేరెంట్స్ ను ఆహ్వానించి మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని గైనకాలజిస్ట్ డాక్టర్ బేతి కవిత ముఖ్య అతిథిగా హాజరై దాదాపు 150 మంది మహిళా పేరెంట్స్‌కు.. "సమాజంలో మహిళల ప్రాముఖ్యత పిల్లల అభివృద్ధిలో పాత్ర" గురించి మాట్లాడారు. నిర్వాహకులు అవినాష్ బండి, మోహన్ బండి విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు.. అతిథుల ఆలోచనలను స్వాగతించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఈ రకమైన ఉపయోగకరమైన కార్యక్రమాలను నిర్వహిస్తామని హామీ ఇచ్చారు.



## డంపింగ్ యార్డ్ తొలగించేందుకు మద్దతు తెలిపాలి

**వేద న్యూస్, మడికొండ :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట పట్టణం మడికొండ, రాంపూర్ గ్రామాల మధ్యలో ఉన్న డంపింగ్ యార్డ్ ను తొలగించేందుకు మద్దతు ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు సంతోష్ రెడ్డిని, మాజీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మను మడికొండ గ్రామస్తులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు సంతోష్ రెడ్డి, రావు పద్మ సానుకూలంగా స్పందించారని డంపింగ్ యార్డ్ సమస్యపై పోరాడుతామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మడికొండ గ్రామస్తులు పాల్గొన్నారు.



## రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్లు

**వేద న్యూస్, కాజీపేట :**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కాజీపేట మెయిన్ రోడ్ నుండి సోమిడి బొడ్రాయి వరకు వేస్తున్న రోడ్డు పనులను శనివారం 62, 63వ డివిజన్ల కార్పొరేటర్లు జక్కుల రమ రవీందర్ యాదవ్, విజయ్ సయ్యద్ రజాలి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆశీస్సులతో కాజీపేటలో ఎన్నడు లేని విధంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. కాజీపేట అభివృద్ధి కోసం ఎన్ని నిధులైన ఇస్తామని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగిందన్నారు. కాజీపేట ప్రజల చిరకాల స్వప్నం కాజీపేట చౌరస్తా సుందీకరణ, కాజీపేట బస్ స్టేషన్ పనులు అతి త్వరలో ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి నదునూరి కుమార్ స్వామి, మైనార్టీ నాయకులు తబ్బు, మైనార్టీ జనరల్ సెక్రెటరీ బిలాల్, 63వ డివిజన్ మైనార్టీ అధ్యక్షులు ఎండి బిలాల్ ఖురేషి, ఓజ్జ కర్ణాకర్, కుమార్, విజయ్ పాల్గొన్నారు.




## మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**

పరేడ్ గ్రౌండ్, సికింద్రాబాద్ నందు శనివారం రోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ – మెప్మా , స్వయం సహాయక సంఘాల మహిళలతో నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలకు వెళ్తున్న బస్సులను జండా ఊపి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో మహిళా ప్రభుత్వం ఇందిరమ్మ పాలన కొనసాగుతుంది అని అన్నారు. మహిళలను ఆర్థికంగా సామాజికంగా బలోపేతం చేసేందుకు మన ప్రజా ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని అన్నారు.



## హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితుల అరెస్టు

**వేద న్యూస్, శాయంపేట:**

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని గోవిందా పూర్ గ్రామంలో ఈ నెల 5వ తేదీన బుధవారం రాత్రి మాజీ సర్పంచ్ పాత కక్షలతో గోడ్డలి తో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరినీ అరెస్ట్ చేసినట్లు సిఐ రంజిత్ రావు తెలిపారు. సీఐ రంజిత్ రావు కథనం ప్రకారం శాయంపేట మండలం గోవిందా పూర్ గ్రామానికి చెందిన చింతనిప్పుల భద్రయ్య పై పాత కక్షలతో అదే గ్రామానికి చెందిన ముప్పు శ్రీశైలం పక్క ప్లాన్ ప్రకారం బొత్త శ్రావణ్ కుమార్ ,కుమారస్వామి ఈనెల 5వ తేదీ బుధవారం రాత్రి గొడ్డలితో దాడి చేయగా భద్రయ్య ఎడమ భుజానికి తీవ్ర గాయాలు అయి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు భద్రయ్య పై దాడి చేసిన వారిలో బొత్త శ్రావణ్ కుమార్ ను ప్లాన్ చేసిన ముప్పు శ్రీశైలంను శుక్రవారం రాత్రి అరెస్టు చేయగా కుమారస్వామి పరారీలో ఉన్నారు. నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు హత్యయత్నానికి ఉపయోగించిన గొడ్డలిని, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనపరుచుకున్నట్లు సిఐ తెలిపారు. నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ పరమేష్ ,కానిస్టేబుల్ సతీష్, ఖలీల్, శ్రీధర్, హోంగార్డు చందు లను సిఐ అభినందించారు. తప్పు చేసిన వారు ఎవరైనా తప్పించుకోలేరు ఎంతటి వారైనా అరెస్ట్ చేసి చూపుతామని సీఐ రంజిత్ రావు హెచ్చరించారు.

# స్త్రీ పూజింపబడ్డచోట సమాజం బాగుంటుంది

- కమలాపూర్ ఎంపీడీవో గుండె బాబు

**వేద న్యూస్, కమలాపూర్ :**



హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం శంభునిపల్లి గ్రామపంచాయతీలో మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమలాపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని రంగాల్లో మహిళలకు పెద్దపీట వేస్తున్నాయని, విద్యా, వైద్యం ఉపాధి, ఉద్యోగ అవకాశాలలో మహిళలకు పెద్ద ఎత్తున అవకాశాలు కల్పిస్తున్నాయని, అంతేకాకుండా క్రీడల్లో కూడా మహిళలు మరింత రాణించాలని , పురుషులతో సమానంగా ప్రతి రంగంలో మహిళలు తమదైన ముద్ర వేయాలని అందుకు తగిన అవకాశాలు ప్రభుత్వాలు కల్పిస్తున్నాయని ఇలాంటి అవకాశాలను మహిళలు సద్వినియోగపరుచుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఇప్పటికే విద్యారంగంలో ఏ పోటీ పరీక్షలు అయినా రాష్ట్రస్థాయిలో, జాతీయస్థాయిలో మహిళలే పై చేయి సాధిస్తున్నారని, క్రీడారంగంలో అయితే పురుషులతో సమానంగా కాకుండా పురుషులకంటే ఎక్కువ ప్రతిభ చూపుతూ గొప్ప పతకాలు సాధిస్తున్నారని, రక్షణ రంగంలో కూడా మహిళల భాగస్వామ్యం ఉందని, విమానయాన రంగంలో పైలట్లుగా కూడా మహిళలు పనిచేస్తున్నారని, ఏ రంగానికి, ఏ పనికి, ఏ ఒక్కరికి తీసిపోని విధంగా మహిళలు రాణిస్తున్నారని రాబోయే కాలంలో మహిళలకు ఇంకా మెరుగైన అవకాశాలు కల్పించబడతాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం మహిళా సంఘాలను బలోపేతం చేసి వడ్డీ లేని రుణాలు అందిస్తూ మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని, వారిని కోటీశ్వరులుగా తయారు చేయాలని కంకణం కట్టుకొని గట్టి సంకల్పంతో పనిచేస్తుందని అన్నారు. శంభునిపల్లి గ్రామం గురించి మాట్లాడుతూ అక్షరాస్యత పరంగా గ్రామం ముందంజలో ఉందనీ, అంగన్వాడి సెంటర్ చక్కని పనితీరు కనబరుస్తుందని ఇలా చాలా వాటిలో శంభునిపల్లి గ్రామం ఆదర్శంగా నిలుస్తుందని, రాబోయే రోజుల్లో ఇలాగే పనిచేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డును గెలుచుకోవాలని గెలుచుకుంటారని భగవంతున్ని కోరుకుంటున్నానని తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు, మహిళా ఉద్యోగులు అందరూ కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, పంచాయతీ కార్యదర్శి వినీల్ రెడ్డి, గ్రామైక్య సంఘ సభ్యులు,మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**వేద న్యూస్, దామరచర్ల :**



మహిళలు అన్ని రంగాల్లో ముందుండి అభివృద్ధి చెందాలని దామరచర్ల మండలం తాజా మాజీ ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ అన్నారు. దామరచర్ల మండలం ఎంపీడీవో కార్యాలయంలో అంతర్జాతీయ జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పంచాయతీ కార్యదర్శులు మరియు గ్రామపంచాయతీ కార్మికులకు ప్రత్యేక సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాజా మాజీ ఎంపీపీ ధీరావత్ నందిని రవితేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళ పంచాయతీ కార్యదర్శిలు మరియు కార్మికులను ప్రత్యేకంగా ఘనంగా సన్మానించారు. అనంతరం ధీరావత్ నందిని రవితేజ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన రోజు దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, ఎంపిఓ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జనయేత్రి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తూ, మహిళా మణులకు ఫౌండేషన్ లో ప్రత్యేకమైన స్థానాన్ని కల్పిస్తూ, జనయేత్రి ఫౌండేషన్ ముందుకు సాగుతుందని ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ అన్నారు.మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం, రౌండ్ దగ్గర ఉన్న జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంపై వారి బాధ్యతను పెంచుతూ, జనయేత్రి ఫౌండేషన్ ఎప్పుడు మహిళలకు అండగా ఉంటుందని, మహిళలను జనయేత్రి ఫౌండేషన్ ఎప్పుడు సపోర్ట్ చేస్తూ సమాన హక్కులు బాధ్యతలను అప్పగిస్తూ,ముందుకు కొనసాగుతుందని తెలియజేశారు. ముఖ్య అతిథులు పాల్గొన్న ఏఎస్ఐలు, తబిత, గోపమ్మ , ప్రధాన కార్యదర్శి మదిహా ఫాతిమా, ఉపాధ్యక్షురాలు వరలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి తాజ్ బాబా ఆధ్వర్యంలో, వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందిస్తున్నటువంటి 100 కు పైగా మహిళలందరిని సన్మానించి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## కమిషనరేట్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ క్రైమ్ :**




ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా మహిళా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ వేడుకల్లో వివిధ విభాగాల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు పరిపాలన విభాగం మహిళా అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. మహిళా పోలీస్ అధికారులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

## బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



మిర్యాలగూడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఐదవ అదనపు జిల్లా న్యాయమూర్తి జి వేణు, సీనియర్ సివిల్ జడ్జ్ సుజయి, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి సుమబాల, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శ్రీదేవి, బార్ ప్రెసిడెంట్ రామకృష్ణారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఇబ్రహీం, ట్రెజరర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, కాజీపేట :**

కాజీపేట పట్టణ పరిధిలో రహమత్ నగర్ ప్రాంతంలో ఎంవి సమతా రాజు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి సతీమణి నాయిని నీలిమ ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నీలిమ మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, మహిళలు అన్నీ రంగాలలో ముందుండాలన్నారు. ప్రతి పనిలో సమాన హక్కులు పొందుతూ గౌరవప్రదంగా బతకాలన్నారు. వారు ఆరోగ్యంగా ఉంటేనే ఇటు సమాజం అటు ఇల్లు ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. రాబోయే రోజులలో మహిళలకు ఎలాంటి అవసరాలు, అవకాశాలు ఉన్నా కూడా తనని నేరుగా కలిసి సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత పెద్దగా నిర్వహించిన ఎం.వి సమతా రాజుని అభినందిస్తూ ముందు ముందు ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 32 డివిజన్లో మహిళా దినోత్సవ వేడుకలు

**వేద న్యూస్, వరంగల్ టౌన్ :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధ్బంగా శనివారం గ్రేటర్ వరంగల్ 32వ డివిజన్ లోని అంబేద్కర్ భవన్ లో అంబేద్కర్ నగర్ కాలని మహి ళలతో కలిసి మహిళలు రామభాయి అంబేద్కర్ చిత్రపటంకి పూలమా లేశారు. అనంతరం కేక్ కట్ చేసి కార్పొరేటర్ పల్లం పద్మ కి అంబేద్కర్ నగర్ కాలని వాసులకు తరాల రాజమణి ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో కార్పొరేటర్ పల్లం పద్మ, వార్డ్ మహిళలు ఎరుకల కళావతి, నాగమణి, మనోహర, నవనీత, భాగ్య, సక్కుబాయి, స్వరూప, సంగీత, జయ, తదితరుల పాల్గొన్నారు.

## మహిళ నాయకురాలిని సన్మానించిన మాజీ ఎమ్మెల్యే

**వేద న్యూస్, మిర్యాలగూడ ప్రతినిధి :**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మిర్యాలగూడ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, బీఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా మహిళా విభాగం నాయకురాలు మరియు ఉద్యమ నాయకురాలు ఎండి. షెహనాజ్ ని సన్మానించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమములో బీఆర్ఎస్ పార్టీ విధ్యార్ధి విభాగం నాయకులు ఎండి. షోయబ్ కూడా పాల్గొన్నారు.

# హే..గాంధీ!?

**మొదటి పేజీ తరువాయి**



లేదు. డిజిటల్ ఎక్రే పై రోజుకు 200 ఎక్రేలు అయిన అవలీలగా తీయడం సాధ్యపడుతుంది. కానీ అది పనిచేయకపోవడంతో అప్పుడెప్పుడో సుమారు 20 ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన ఎక్రే మిషన్ తో టిక్కు టిక్కు మంటూ గంటకొక్కరి చొప్పున తీయడం ఇప్పుడు ఎంజీఎంలో రోగులకు, సిబ్బందికి అతిపెద్ద సమస్యగా మారింది.

### కలెక్టర్ మేడం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి

ఆర్ఐసిలో వెంటిలేటర్ పనిచేయకపోవడం కూడా రోగుల పాలిట శాపంగా మారింది. అంతేకాకుండా పనిచేసే ఐదు, ఆరు వెంటిలేటర్స్ కూడా అక్కడి ఉద్యోగులు డబ్బులకు అమ్ముడుపోయి ఏర్పాటు చేస్తున్నట్లు బలమైన ఆరోపణలు సైతం ఉన్నాయి. ఎలాంటి ఆర్థిక బలం, బలగం లేని నిరుపేద రోగులకు అవస్థలు తప్పడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా చాలాసార్లు ఇలాగే వెంటిలేటర్స్ రిపేర్లకు వచ్చినా కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఒకరో ఇద్దరో ప్రాణాలు పోయాక స్పందించడం ఎంజీఎం ఉన్నత అధికారులకు శరమాములే అంటున్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ ఎంజీఎం ఆస్పత్రి పై ప్రత్యేక దృష్టి సారించి ఇప్పటికీ ఏ కలెక్టర్ కూడా తనిఖీ చేయని విధంగా చాలా సార్లు తనిఖీలు చేసినప్పటికీ వ్యవస్థ ఈ విధంగా దాపరించింది అంటే ఎంజీఎంలో పరిపాలన వ్యవస్థ ఎంత దారుణంగా ఉందో ఊహించుకోవచ్చు. ఎంజీఎంకి కలెక్టర్ తనిఖీలు నిర్వహించిన సమయంలో బాధ్యతగా వ్యవహరిస్తామంటూ సమాధానం ఇచ్చే ఎంజీఎం బాధ్యులు..కలెక్టర్ వెళ్లిపోయిన మరుక్షణమే ఎక్కడి గొంగళి అక్కడే మమ్మల్ని ఎవరు ఏం చేస్తారు తనిఖీలు శరమాములే అంటూ తమకు నచ్చినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా ఎంజీఎం బాధ్యులు, జిల్లా ఉన్నతాధికారులు ఎంజీఎంలో కావలసిన పరికరాలు రిపేర్ చేయించి రోగులకు అందుబాటులో ఉంచాలని వేడుకుంటున్నారు.

Edited, Printed, Published and Owned by Lingabatthini Krishna Printed at Bhavani Enterprises, H.No 16-6-198/B, Perukawada, Warangal, 506002, Telangana State. Published at H.No. 17-3-180, Near Rama Swamy Temple, Warangal Dist, 506002 Telangana State. Editor : Lingabatthini Krishna, Phone : 9701923260. e-Mail : vedhanews22@gmail.com. RNI No : TELTEL/2022/83073